

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 26 డిసెంబర్ 2024 11 పేజీలు


## జగిత్యాలలో వెలుగుచూస్తున్న

# హైటెక్ మోసాలు



### - నిస్సహాయ స్థితిలో బాధితులు

2లో..

సూర్య జగిత్యాల

జగిత్యాల హైటెక్ మోసాలకు అనువుగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలను చైతన్యపరచడం కోసం పోలీసు కళాబృందాల ప్రదర్శనలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ రోజురోజుకు నయా మోసాలు బయటపడుతున్నాయి. కొందరు మోసగాళ్ళు వ్యక్తులను, మరికొందరు వ్యవస్థను మోసం చేస్తూ చేతులెత్తేస్తున్నారు. తమకున్న పరిజ్ఞానాన్ని మోసాలకు వాడుతూ నమ్మిన వారిని నిలువునా ముంచేస్తున్నారు. మోసపోయిన బాధితులు లబోధిబోమంటూ రోధించడం మినహా చేసేదేమి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### - కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవులు



సూర్య మెట్‌పల్లి:-

కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్ కేంద్రలతో పాటు పలు మండలాల్లో క్రిస్మస్ వేడుకలు బుధవారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని క్రైస్ట్ చర్చ్, ఎఎస్ఐ, గ్లోరియస్ చర్చ్, కృప ప్రార్దన మందిరం, హెబ్రోను, భేతేలు, యేసు రక్తం మినిస్ట్రీస్ తదితర చర్చ్ లలో క్రైస్తవులు వేడుకలు (మిగతా 2లో)



కాలువలు ఇలా..

# సాగు నీరు వెళ్లేదెలా....!?

### - కాల్వల్లో పేరుకు పోయిన చెత్త పిచ్చి మొక్కలు
### - ఆధ్వనంగా కాలువలు.. పట్టించుకోని అధికారులు
### - శుభ్రం చేయించాలంటున్నా అన్నదాతలు



సూర్య గంభీరావుపేట

నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు నుండి ఆయకట్టు భూములకు ఈ నెల 5న ఎడమ 10న కుడి కాలువల ద్వారా యాసంగి పంటల సాగుకు నీటిని వదిలారు. గంభీరావుపేట మండలంలోఎడమ కాలువ ద్వారా 3వేల ఎకరాలకు ముస్తాబాద్ మండలంలో కుడి కాలువ ద్వారా 7వేల ఎకరాలకు యాసంగి సాగుకు దాదాపు 10వేల ఎకరాలకు సాగునీరు అందించను న్నారు.కాలువల్లో చెత్త చెదారం పిచ్చి మొక్కలతో నీరు ముందుకు వెళ్లడం లేదు. ప్రతి సారి ప్రాజెక్టు నీటి విడుదలకు ముందు కాలవల శుభ్రం చేయాల్సి ఉండగా అధికారులు (మిగతా 2లో)





గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు

# రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనలేని కృషి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సూర్య తంగళ్లపల్లి

గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే ందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని దానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాలుపంచుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ యూత్ వెల్ఫేర్ అసోసియే షన్ నూతన భవనాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భ ంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యువ జన సంఘాలు గ్రామ అభివృద్ధిలో బాగం కావాలని, గంజా యి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే ందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని దానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాలుపంచుకోవాలని అన్నారు,గ్రామాల్లో యువత గంజాయి,మత్తు పదారా ధలకు బానిస కాకుండా ఆయా గ్రామాల్లోని యూత్ క్లబ్‌లు బాధ్యతగా వ్యవహరించాలని ఎక్కడ తప్పు జరిగినా ఎక్కడ పొరపాట్లు జరిగిన నిలదీయ డంలో వెనుక అడుగు వేయద్దు అని యువతకు (మిగతా 2లో)

కరీంనగర్ - రాయపట్నం

2లో..

# హైవేపై మరమ్మతులు చేపట్టాలి

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య, చొప్పదండి



# జగిత్యాలలో వెలుగుచూస్తున్న హైటెక్ మోసాలు

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల పట్టణానికి చెందిన రవికాంత్ ఓ ప్రైవేటు సెక్టారు బ్యాంకుకు జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ గా పని చేస్తున్నాడు. కొత్త బస్ స్టాండ్ చౌరస్తా సమీపంలోని తాను పని చేసే బ్రాంచ్ కి బంగారం తనఖా, డబ్బు డిపాజిట్ చేయడానికి వచ్చే కష్టమర్లను మేనేజర్ స్థాయిలో ఆకర్షించి బ్యాంకు వడ్డీ కంటే ఎక్కువ డబ్బులు వచ్చే మార్గం తన వద్ద ఉందని నమ్మించాడు. అంతేకాకుండా తనతో సన్నిహితంగా మెదిలే మిత్రుల వద్ద క్రెడిట్ కార్డు తీసుకుని డబ్బులు డ్రా చేసుకున్నాడు. ఇలా మోసం చేసి తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని ఒత్తిడి రావడంతో రాత్రికి రాత్రి ఊరు వదిలిపెట్టి పారిపోయాడు. రెండు నెలల తర్వాత ఐపి పెట్టి తాను డబ్బులు తీసుకున్నవారికి నోటీసులు పంపించాడు. బ్యాంకు మేనేజర్ స్థాయిలో ఉండి ఈ విధంగా మోసానికి పాల్పడటాన్ని బాధితులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**4 కోట్ల ఫ్రాడ్ మనీ కోసం షోరూం నిర్వాహకులను ఇరికించిన గనుడు**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డు వైపు గల ఓ ఎలక్ట్రిక్ బైక్ షోరూం కు ఓనర్ నని నమ్మించి దట్నూర్ రమేష్ అనే వ్యక్తి ఫేక్ ఐడిలతో బ్యాంకులో కరంట్ అకౌంట్ తెరిచాడు. అందులో నార్త్ ఇండియా నుండి సుమారు 4 కోట్ల ఫ్రాడ్ మనీ జమ అయ్యింది. ఫ్రాడ్ మనీ జగిత్యాలలో ఓ బ్యాంకు ఖాతాకు మళ్లించినట్టు గుర్తించిన ఉత్తర ప్రదేశ్ పోలీసులు విచారణ జరిపి ఇటీవల జగిత్యాలకు చేరుకుని రమేష్ ను అదుపులోకి తీసుకుని వెళ్లినట్టు సమాచారం. ఈ వ్యవహారంతో సంబంధం లేని బైక్ షోరూం భాగస్వాములు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టినట్టు తెలిసింది.

**బిట్ కాయిన్ వ్యాపారం పేరుతో కోట్లు కొల్లగొట్టిన మోసకారులు**

జగిత్యాలలో బిట్ కాయిన్ వ్యాపారం పేరిట వందల కోట్ల రూపాయలు చేతులు మారాయి. అయితే ఇందులో మోసం ఉందని గుర్తించిన పెట్టుబడిదారులు పోలీసులకు చేసిన ఫిర్యాదుతో నర్సయ్య అనే ప్రధాన నిందితునితో పాటు మరో నలుగురిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అయితే లక్షలు అప్పు చేసి పెట్టుబడులు పెట్టిన అమాయక ప్రజలకు మాత్రం నిందితుల అరెస్ట్ న్యాయం చేయలేకపోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

క్రెడిట్ కార్డులు అప్పుగా తీసుకుని లక్షలు లూటీ జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ కు చెందిన ఓ వ్యక్తి ఓ మొబైల్ షోరూం లో పని చేస్తున్నాడు. తన తోటి సిబ్బంది వద్ద క్రెడిట్ కార్డులు అప్పుగా తీసుకుని రూ 18 లక్షలు డ్రా చేసుకుని ఉడాయించాడు. మోసపోయామని గుర్తించిన బాధితులు ఇటీవల నిందితుని ఇంటి ఎదుట ధర్నా చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే తమతో సన్నిహితంగా మెదిలే వారే ఇలా చేయడం బాధితులు జీర్ణించుకోలేకపోతున్నారు. తమకు న్యాయం చేయమని పోలీసులకు ఫిర్యాదు చేసి చూస్తూ ఉండటం తప్ప ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పోలీసులు సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తే ఈ తరహా మోసగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండటం మినహా చేసేదేమి లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# కాలువలు ఇలా.. సాగు నీరు వెళ్లేదెలా....!?

(మొదటి పేజి తరువాయి)

పట్టించుకోకపోవడంతో ఛీవరి ఆయకట్టుకు నీరు అందడం లేదని రైతులు మండిపడుతున్నారు.

**- అధికారుల తీరుపై విమర్శలు**

ప్రతిసారి నీటిని విడుదల చేశాక కాలువలో చెత్త పిచ్చి మొక్కలతో నీరు ముందుకు వెళ్లకపోవడంతో రైతులు అధికారులపై మొరపెట్టుకుంటే తూతూ మంత్రంగా కొంతమేర కాలువలు శుభ్రం చేయించి వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**- చీవరికి కష్టమే...**

కాలువల్లో చెత్త చెదారం పిచ్చి మొక్కలు తుంగ గడ్డి పెరిగి నీరు ముందుకు సాగక చీవరికి వెళ్లడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం తుంగ ముళ్ళ పొదలను తొలగించి చీవరి ఆయకట్టుకు నీరందేలా చూడాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

**కాలువలు శుభ్రం చేయాలి.**



యాసంగి పంటకు ఎగువ మానేరు ప్రాజెక్టు నీటిని విడుదల చేయకముందే కాలువలను శుభ్రం చేస్తే బాగుండు. కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో సాగు నీరు ముందుకు వెళ్లడం లేదు. అధికారులు స్పందించి కాలువను శుభ్రం చేయాలి.

**- ధ్యానబోయిన రాజేందర్ రైతు, నర్మాల**

**ఛీవరి ఆయకట్టుకు నీరందించాలి..**



ఎడమ కాలువ చెత్త చెదారంతో నిండిపోయింది. మా పొలం చివరి ఆయకట్టులో ఉంది. నార్లు పోసుకున్నాం. చివరి ఆయకట్టుకు నీరు రాక రైతులం ప్రతి ఏటా ఇబ్బం దులు పడుతున్నాం. కాలువల పై అధికారులు దృష్టి సారించి ఛీవరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి.

**- పెద్దవేణి వెంకట్ యాదవ్ రైతు, గంభీరావుపేట**

# కరీంనగర్ - రాయపట్నం హైవే పై మరమ్మతులు చేపట్టాలి

**సూర్య, చొప్పదండి**

కరీంనగర్ నుండి రాయపట్నం వెళ్ళు రాష్ట్ర రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు.అలాగే మండల కేంద్రం నుండి నిత్యం వెళ్ళు ప్రయాణికు"లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి నుండి కొలిమికుంట వరకు దెబ్బతిన్న రొడ్డును బుధవారం పరిశీలించారు.అనంతరం అధికారులతో ఫోన్లో మాట్లాడి రెండు, మూడు రోజుల్లో మరమ్మత్తు పనులు పూర్తి చేసి వాహనాల ప్రయాణానికి అనుకూలంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ , ముద్దం తిరుపతి, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్,రాజేందర్ రెడ్డి, మావురపు రాములు, పిట్టల వెంకటేష్,సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్,జక్కుల అనిల్, మారం శ్రీనివాస్ యాదవ్, చుప్ప శ్రీనివాస్, గాజంగి రాములు, పెద్ది రాజేందర్, గుంటి స్వరూప ,మచ్చ రమేష్, యామ తిరుపతి, బందారి ఆంజనేయులు, కనుమళ్ల రాజశేఖర్, బోడిగే తిరుపతి, సోమిడి శ్రీనివాస్, గంగారాం, కళ్యానపు శ్రీనివాస్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయ్ జయంతి బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. మాజీ ప్రధాని అటల్ జీ ఈ దేశానికి అందించిన సేవలు అనిర్వచనియం అని, అణు పరీక్షలు నిర్వహించి శత్రు దేశాలకు వణుకు పుట్టేలా చేశారని, ఆయన యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నాయకులు కార్యకర్తలు నిమగ్నం కావాలని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పైళ్ల వెంకట రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు తూర్పాటి రాజు, వొడ్నాల విజయ్, సీనియర్ నాయకులు మంచికట్ల సదానందం, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, మొలుగురి నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్, అంకతి వాసు, తిప్ప బత్తిని రాజు, యాళ్ల సంజీవ రెడ్డి, వివిధ మోర్చా అధ్యక్షులు బొరగాల సారయ్య, గంట సంపత్, వొడ్నాల చంద్రిక, ఆదర్శ రైతు గూడూరి మల్లారెడ్డి, ముచ్చ సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, బూత్ అధ్యక్షులు అపరాధ రమణ, మొలుగూరి రాజు, తాళ్లపల్లి దేవేంద్ర, మొలుగురి అపర్ణ, స్వర్ణలత, కుసుమ సమ్మయ్య, హరీష్, విక్రమ్, బొడ్డు మహేష్, గోవిందుల అజయ్, మండల నాయకులు మర్రి రవీందర్, గంగిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ రీసెర్చ్ సర్వీసెస్ శాస్త్రవేత్తగా లావణ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ లోని కోతిరాంపూర్‌కు చెందిన డాక్టర్ పురంశెట్టి లావణ్య అగ్రికల్చర్ రీసెర్చ్ సర్వీసెస్ లో శాస్త్రవేత్తగా ఎంపికైంది. ఇటీవల అగ్రికల్చర్ సైంటిస్ట్ రిక్రూట్మెంట్ బోర్డ్ (ఏఎస్ఆర్బీ) విడుదల చేసిన ఫలి తాల్లో లావణ్య తన విభాగంలో ఆల్ ఇండియా మూడో ర్యాంకు సాధించి సైంటిస్ట్ కావాలనే తన లక్ష్యా న్ని నెరవేర్చుకుంది. లావణ్య ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో బీటెక్ పూర్తి చేసింది. ఆచార్య ఎన్టీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఎంటెక్ పూర్తి చేసింది. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ (సీఐఏఇ) భోపాల్ లో తన పీహెచ్డీ పరిశోధన ముగించి ఇండియన్ అగ్రికల్చర్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ (ఐఏఆర్ఐ) నుంచి డాక్టరేట్ పట్టా పొందింది. ఈ సందర్భంగా లావణ్య శాస్త్రవేత్త ఎంపికపై కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా తల్లిదండ్రులు, అత్తమామలు, భర్త వెంకటేష్‌ల ప్రోత్సాహంతోనే ఇది సాధించగలిగానని లావణ్య పేర్కొంది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

(మొదటి పేజి తరువాయి)

జరుపుకున్నారు. డిసెంబర్ నెల ప్రారంభం నుండే ఇంటి ముందు క్రిస్మస్ స్టార్స్, క్రిస్మస్ ట్రీస్ ఏర్పాటు చేసుకున్న క్రైస్తవులు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇంటిని విద్యుత్ దీపాలతో అలంకరిం చికొని. కొందరు క్రైస్తవులు డిసెంబర్ 24 అర్ధరాత్రి నుండే ప్రార్ధనలో పాల్గొనగా కొందరు క్రైస్తవులు 25 ఉదయం నుండి ప్రార్ధన మందిరాలలో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ గీతాలు ఆలపించారు. క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే నాటికను ప్రదర్శించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పలు చర్చ్ లలో పాస్టర్ లు క్రైస్తవులకు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని వివరి ంచారు. క్రైస్తవులు ఆలపించిన గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో పాస్టర్ లు సమ్యూల్ నాయక్, గిద్యోన్, యోహన్, అబ్ర హం, సోలమన్, భీమ్ రెడ్డి, బలిపీఠం, అపోస్తుల్, రవి, ప్రభాకర్, క్రైస్తవులు పాల్గొన్నారు.

**క్రైస్తవులకు ప్రముఖుల శుభాకాంక్షలు..**

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు డివిజన్ పరిధిలోని పలు చర్చ్ లలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనలేని కృషి

(మొదటి పేజి తరువాయి)

సూచించారు.అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు నాయకత్వం చేయలేదు వాళ్ళ స్వలాభం కొరకు దలారితనం చేశారని,గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చట్టాలను తమ చుట్టా లుగా మార్చుకుని ప్రభుత్వ భూములను చెరపట్టారని, ఎక్కువగా భూదోపిడి జరిగింది తంగళ్ళపల్లి మండలంలోనే,ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని,పేదవాడి నోటికాడ బుక్కను ఎత్తుకు పోయి కోట్లకు పడగలెత్తారని,భూ పంపిణీ చేసింది ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అదే రకంగా మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన పని చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వ భూముల సర్వేకు శ్రీకారం చుట్టారని,లావని, అసైన్డ్ భూములన్నీ బిఆర్ఎస్ పెద్దల ఖాతాల్లోకి వెళ్లాలయని,రైతుబంధు డబ్బులను రాబందుల్లా దోచుకు న్నారని,30 ఎకరాల భూమి ఉంటే ఇంటిగ్రేటెడ్ స్కూల్ వచ్చేది భూమి లేకనే రాలేదని, వివేకానందున్ని ఆదర్శంగా తీసుకొని పనిచేస్తే ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టొచ్చని,కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఏఎంసీ చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్ కుమార్,సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్,బైర్నేని రాము, జూపల్లి రాజేశ్వర్ రావు,మోర రాజు, మునిగెల రాజు,మిరాల శ్రీనివాస్ యాదవ్, భరత్, ప్రశాంత్, ఆదర్శ క్లబ్ అధ్యక్షుడు బత్తిని మల్లేశం,ప్రధాన కార్యదర్శి, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోర శ్రీకాంత్,కోశాధికారి కోడం శ్రీధర్, క్లబ్ సభ్యులు గణేష్, మ్యాన నాగరాజు,ఆసాని లక్ష్మణ్ రమేష్,అశోక్,కాంగ్రెస్ నాయకులు,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



# యువత సమాజ సేవలో భాగస్వాములవ్వాలి

## - వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్
## - యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**సూర్య వేములవాడ**

యువత సమాజ సేవలో భాగస్వాములవ్వాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో ఉన్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దీనికి వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ మారుతీ హాజరై, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందనీయమని కొనియా



డారు. పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు, ఉద్యోగంలో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని, సమాజ సేవ చేయడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్ లో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, సమాజానికి సేవ చేయాలని సూచించారు. అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాత్రి వేళలో పట్టణంలో తిరుగుతూ చలి తీవ్రత వల్ల ఇబ్బందులు పడుతున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతున్న తరుణంలో దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ ఫౌండేషన్ ఉద్యోగులు ప్రశాంత్, గంగరాజు, అరుణ్ సింగ్, అరవింద్ అభ్యర్థులు రామ్ కుమార్, సాయి, రాకేష్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, చిన్నారులు సిరి చందన, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# బెతేస్త బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన యేసు క్రీస్తు జన్మదిన వేడుకల్ని సిరిసిల్ల పట్టణంలో ని చర్చిలలో ఘనంగా నిర్వహించారు.లోక రక్షకుడు,ప్రపంచ దేశాలకు శాంతి సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో క్రిస్మస్ వేడుకలు అంబరాన్ని అంటాయి.సిరిసిల్ల పట్టణంలో ని బివై నగర్ బేతేస్తా చర్చిలో పాస్టర్ శ్యామ్ కాల్వల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణం నుండే కాకుండా





పరిసర గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఇట్టి వేడుకలకు డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి,పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వెలుముల తిరుపతిరెడ్డి,భీమవరం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడూరు ప్రవీణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కట్ చేసి, అనంతరం శ్యామ్ కాల్వల భక్తులచే ప్రార్థనలు చేయించారు. హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే గొప్ప పండుగ క్రిస్మస్ పండగని అన్నారు.ప్రపంచ మానవాళికి ఏసు క్రీస్తు ఒక బలమైన సందేశాన్ని అందించాడని అన్నారు.మనుషులంతా సమానమేనని,మనుషుల మధ్య ప్రేమలు ఆప్యాయతలు అనురాగాలు పెంపొందించుకోవాలని సూచించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. మరవైపు సుభాష్ నగర్‌లోని సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాస్టర్ రెవరెండ్ డికె వెల్లేస్లీ క్రీస్తు బోధనలను వివరించారు.ఈ కార్యక్రమంలో చర్చి సెక్రెటరీ నాలుక సత్యం,కోశాధికారి గుండం నరసయ్య, మహిళా సెక్రెటరీ కొల్లూరి సుశీల, గుడిసె కనకమ్మ దుబాటి రవికుమార్ దొమ్మాటి సంజీవ్ రాయిండ్ల ప్రేమానందం బాబురావు రాగుల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయ్ శత జయంతి వేడుకలు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి 100వ జయంతి సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇటుకల రాజు, మహేందర్,సోషల్ మీడియా కన్వీనర్ కన్నె అరుణ్ కుమార్, అరవింద్, బాల మల్లేశం, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



క్రిస్మస్ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే చర్చిలకు క్రైస్తవులు తరలి వచ్చి ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థన ఆలయాల్లో క్రీస్తు జన్మదిననికి సంబంధించిన వ్యాకోపదేశాలతో చర్చిలు మారుమోగాయి. లోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలను క్రైస్తవ మత పెద్దలు వివరించారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండల కేంద్రంలో పాస్టర్లు తిమోతి పాస్టర్ ఐశయ్య జోసెఫ్ నర్మాల క్యాంపులో పాస్టర్ రత్నాకర్‌లు ఏసుక్రీస్తు బోధనలను క్రైస్తవ సోదరులకు వివరించారు.

## అటల్ బిహారి వాజ్ పేయ్ 100వ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశ ప్రజలకు సుపరిపాలన అందించిన మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయ్ 100వ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. వాజపేయి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో బిజెపి పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్,కౌన్సిలర్లు భాస్కర్, బొల్గం నాగరాజు, అనిల్, బర్కం నవీన్,గాజుల వేణు తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల రాజేందర్ రావు జన్మదినం సందర్భంగా కరీముల్లా షా దర్గాలో దువా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు జన్మదినం పురస్క రించుకొని కరీంనగర్ పట్టణంలో గల కరీముల్లా షా దర్గాలో వారు ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ప్రజా సేవ చేయాలనీ ఇంకా అత్యున్నత పదవులు పొందాలని మాజీ జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మెంబర్ శుకురోద్దీన్ ఆధ్వర్యంలో దువా చేయడం జరిగినది. కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, చాంద్ పాషా, మాజీ సర్పంచిలు కాడే శంకర్, అబ్దుల్ కదీర్, ఫరూక్,మన్సూర్ తావక్కాలి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యేసు ప్రభువు జీవనం ఆదర్శనీయం

### - క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లిలో సత్య దైవార్చనలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని చాటి చెప్పారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని గీత విద్యాలయం 2004-05 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు బుధవారం మంజునాథ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు ముచ్చటించి, అనంతరం అందరూ కలిసి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేములవాడ కౌన్సిలర్‌లు నిమ్మచెట్టి విజయ్, గోలీ మహేష్, చల్మెడ పీఏ కెవి మహేష్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేందర్, దేవేందర్, శశికాంత్, రజిత, అమ్మాయి, రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది, కేకే మహేందర్ రెడ్డి

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో ప్రజలు, గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని, సనాతన ధర్మ పరిరక్షణకు, వేద సంప్రదాయాలు కాపాడేందుకు, ప్రాచీన విలువలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఏఎంసీ చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, జూపల్లి రాజేశ్వర్ రావు, బైర్నేని రాము, చుక్క రాజశేఖర్, మునిగిల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల అర్బన్**

కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు, కూతుర్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, గోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు ఆ కొడుకులు, కోడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించి, తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్



చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన గొల్లారపు రాజమ్మను ఆమె పెద్ద కుమారుడు, పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని, కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో అద్దెకు ఉంటున్న వృద్ధ తల్లిదండ్రులు గత్కారపు హన్మాండ్లు, వరమ్మలను జగిత్యాల లోనే వివిధ వృత్తులు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, జిల్లా కేంద్రానికే చెందిన రాచాల విమలమ్మను ఆమె ఇద్దరు కూతుళ్లు పోషించడం లేదనే కారణంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాశ్ రావు,కొండయ్య తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఈ కౌన్సిలింగ్‌లో కొడుకులు, కోడళ్లు, కూతుర్లు,తల్లిదండ్రులు,వారి బంధువులు పాల్గొన్నారు.

## సినిమా వాళ్లు తప్ప పేద ప్రజలు కనబడరా, కల్వకుంట్ల కుటుంబానికి?
### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి

**సూర్య-కోరుట్ల**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుతో పాటు మొత్తం కల్వకుంట్ల కుటుంబానికి సినిమా వాళ్లు తప్ప సామాన్య ప్రజలు కనిపించరని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తూ అదే వేదిక పైనుండి ముఖ్యమంత్రిని విమర్శించడం సంజయ్ కి మతిభ్రమించింది అనడానికి నిదర్శనం అని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయింది ఈ సంవత్సరంలో ఏం పని చేశాడు అని సంజయ్ నిలదీయడం అవివేకమని కెసిఆర్ లాగా ఫామ్ హౌస్ లో పండి పరిపాలన చేయడం లేదని ప్రజల్లో ఉంటూ ప్రజా పాలన చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని జువ్వాడి కృష్ణారావు అన్నారు. కల్వకుంట చంద్రశేఖర రావు ఎమ్మెల్యేగా ఎన్నికై సంవత్సరకాలం పూర్తయిందని ఆయన ఈరోజు వరకు అసెంబ్లీకి ఎందుకు హాజరు కాలేదో మాట్లాడే దమ్ము సంజయ్ కుందా అని నిడదీశారు .మొత్తం కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజల రక్త మాంసాన్ని జలగల్లా పట్టిపీడించారని కల్వకుంట్ల చంద్రశేఖర రావును మొదలుకొని కల్వకుంట్ల సంజయ్ కుటుంబం వరకు తెలం




గాణ ప్రజలను దోపిడీ చేశారనికేసీఆర్ ఈ సంవత్సర కాలంలో తెలంగాణ ప్రజల నుండి ఎమ్మెల్యే జీతం రూపంలో తీసుకున్న డబ్బులన్నీ కూడా రికవరీ చేయాలని జువ్వాడి కృష్ణారావుడిమాండ్ చేశారు. ఒక దళితుడు అసెంబ్లీ స్పీకర్‌గా సభాధ్యక్షుని హెూదాలో ఉండడం చూసి ఓర్వలేక అహంకారంతో అసెంబ్లీకి రావడం లేదని కానీ ఇతర జీతభత్యాలు అన్నీ కూడా తెలంగాణ ప్రజల నుండికేసీఆర్ తీసుకుంటున్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారు. సినిమా వాళ్ల గురించి మాట్లాడడానికి సిగ్గుండాలని సామాన్య బీద ప్రజలవైపు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిలబడుతుందని సినిమా వాళ్ళ వైపు కల్వకుంట కుటుంబము నిలబడుతుందని అన్నారు. గతంలో కొండగట్టు వద్ద ప్రమాదం జరిగి 60 మందిసామాన్య ప్రజలు మరణిస్తే కనీసం వారిని చూడడానికి ఆ కుటుంబాలను పరామర్శించే తీరిక లేనటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇతర పారిశ్రామికవేత్తల సంపన్నుల కుటుంబాలలో ఏవరైనా మరణిస్తే హుటాహుటిన వెళ్తారని అన్నారు. ఈరోజు కూడా మొత్తం కల్వకుంట్ల కుటుంబం అదే బాటలో నడుస్తుందని అన్నారు. తొక్కిసలాటలో మరణించిన బీద మహిళ పట్ల ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన ధర్మం వైపు నిలబడ్డారని కల్వకుంట్ల కుటుంబం మొత్తం కేసీఆర్ ను మొదలుకొని కల్వకుంట్ల సంజయ్ వరకు అధర్మం వైపు నిలబడ్డారని ప్రభుత్వాలు చట్టాలు బాధితుల వైపు సామాన్య ప్రజల వైపు నిలబడాలి అది ధర్మం కనుక రేవంత్ రెడ్డి సామాన్య ప్రజల వైపే ఎప్పటికీ ఉంటారని కల్వకుంట్ల కుటుంబంలో అధర్మం వైపు నిలబడరని అన్నారు. సినిమా వాళ్ల గురించి మాట్లాడే ముందు నీకు ఓట్లేసిన పేద ప్రజల గురించి ఆలోచించు సంజయ్ సినిమా వాళ్ల గురించి మాట్లాడడానికి నీకు సిగ్గు అనిపించడం లేదా అని జువ్వాడి కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, పుప్పాల ప్రభాకర్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు రాజోజీ సదానంద చారి, నేమూరి భూమయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం వైస్ ప్రెసిడెంట్ వాసిం, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ రాజోజి భూమయ్య, మేకల నరసయ్య, భూస రాజేశ్వర్, సదుల వెంకటస్వామి, బోయిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చర్చిలకు కేకులు పంపిణీ
### - తెలంగాణ ప్రజలకు, సీఎంకు ఆ ప్రభువు కృప ఉండాలి

**సూర్య ఎండపల్లి**

క్రిస్మస్ సందర్భంగా మండలంలోని పలు చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేక్‌లలను పంపిణీ చేసి క్రైస్తవ సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతు, ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని ఆ ప్రభువు యొక్క కృప తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద అదేవిధంగా ముఖ్యమంత్రి మీద ఉండే విధంగా ఈ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చే విధంగా ఆ దేవుని కృప నాపై ఉండాలని క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్థించాలని ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ



కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలెందర్ రెడ్డి, ధర్మపురి అసెంబ్లీ యువజన విభాగం అధికార ప్రతినిధి గాజుల విజయ్, కాంగ్రెస్ నాయకుడు, ధర్మపురి మున్నూరు కాపు అధ్యక్షుడు సోమిశెట్టి రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధి కోసమే పని చేస్తా ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని బేతేల్ బిలీవర్స్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాలకు మతాలకు అతీతంగా పేదల అభివృద్ధి కోసమే పని చేస్తుంది అని తెలిపారు.చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పేద వాళ్ల అభివృద్ధి కోసమే పని చేస్తా అని కులాలకు మతాలకు అతీతంగా పని చేస్తా అని చెప్పారు.క్రీస్తు శకం క్రీస్తు పూర్వం క్రీస్తు పుట్టుక ద్వారా జరిగిందని అందరిని ప్రేమించాలని ఒకరి పట్ల ఒకరు ప్రేమ కలిగి ఉండాలని క్రీస్తు బోధనలు చెబుతున్నాయని ఎమ్మెల్యే సత్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజ నర్సింగరావు, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బర్ల లింగయ్య,చంద్రమోహన్ రెడ్డి, పాస్టర్ స్టీఫెన్, చింటూ, కృపానందం, డేవిడ్ రాజ్, చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయంలో టీటీడీ 10 లక్షల నిధులతో ధ్యాన మందిరం నిర్మాణానికి



ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బుధవారం భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆడువాళ లక్ష్మన్, బలే శంకర్, ఆనందరావు, ప్రవీణ్ రావు, రాజేష్, నక్క గంగాధర్, క్రాంతి, బిక్షపతి, బలుసు సాయికుమార్ ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, శంకర్రావు, అమర్, కొత్తపల్లి శ్రీనివాస్, గుంటి జగదీశ్వర్, కూతురి లక్ష్మీ నరసింహారావు గౌరవ అధ్యక్షులు ఉటూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి

**సూర్య, రాయికల్**



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా భూపతిపూర్ తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ నియామకం అయ్యారు. కాగా బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌కు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. సమాజ సేవతో పాటు,కుల సంఘ అభ్యున్నతి కోసం పాటుపడాలని ఆయన తెలిపారు. అనంతరం చంద్రశేఖర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంపీడీవో గా పదోన్నతులు పొందిన మహేశ్వర్‌కు సన్మానం

**సూర్య మల్యాల**

మల్యాల పట్టణానికి చెందిన మహేశ్వర్ రెడ్డి మెట్టుపల్లి మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల మహేశ్వర్ రెడ్డి ఎంపీడీవోగా



పదోన్నతులు పొందారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం మల్యాల మండల కేంద్రంలో బ్లాక్ చౌరస్తా వద్ద మహేశ్వర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, హరినాథ్ మందనాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గుడిసెల పేట గ్రామంలో క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు బిషప్ సందేశం యేసు నామ స్మరణంతో మారు మోగింది. పాస్టర్ నక్క ఏసుదాస్ ఆధ్వర్యంలో చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్ట మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. కందికట్ల రాజేష్, చింతల తిరుపతి, అల్కా సుందర్, చక్రపాణి, పలు చర్చి పాస్టర్లు క్రిస్టియన్ భక్తులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
గురువారం 26 డిసెంబర్ 2024



# కమాన్ పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**- బీజేపీ నాయకుల డిమాండ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీజేపీ నాయకులు మాట్లాడారు. చిన్న గ్రామ పంచాయతీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆరోపించారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుంచి ఇప్పటికే సిద్దిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లెలతో సిద్దిపల్లె గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విస్తీర్ణాన్ని కుదించడం జరిగిందన్నారు. మళ్ళీ మరోసారి కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె లతో కలిపి కిష్టంపల్లె నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. దీంతో కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విస్తీర్ణం కుదించకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



భవిష్యత్తులో కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విస్తీర్ణం పెరిగే అవకాశాలు సన్నగిల్లే అవకాశాలున్నాయన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుంచి మరో నూతన గ్రామ పంచాయతీ విభజన జరగకుండా ప్రయత్నించాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే పంచాయతీల విభజన ఎలా చేస్తారని ప్రశ్నించారు. అలాంటి నిర్ణయం వెలువడితే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం పునరాలోచన చేసి గతంలో ఏర్పాటు చేసిన సిద్దిపల్లె గ్రామ పంచాయతీని కమాన్ పూర్ గ్రామ పంచాయతీలో విలీనం చేయాలని, అలాగే మరో కొత్త గ్రామ పంచాయతీగా కిష్టంపల్లె ఏర్పాటును విరమించుకోవాలని కోరారు. కమాన్ పూర్ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా ఏర్పాటు చేసే విధంగా పోరాటం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎవరు వచ్చిన రాకపోయినా బీజేపీ ఆధ్వర్యంలో కమాన్ పూర్ నగర పంచాయతీ ఏర్పాటు కోసం ఉద్యమిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగపెల్లి అజయ్, సీనియర్ నాయకులు మట్ట శంకర్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, కొయ్యడ సతీష్ యాదవ్, వడ్ల కొండ తిరుపతి, జంగపెల్లి సారయ్య,కొమ్ము శ్రీనివాస్, గోపు పర్వతాలు, గట్టు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయ్ శత జయంతి వేడుకలను బుధవారం కమాన్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగపెల్లి అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, రాష్ట్ర నాయకులు మట్ట శంకర్, నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, కొయ్యడ సతీష్ యాదవ్, భూంపెల్లి మండయ్య, వడ్లకొండ తిరుపతి, జంగపెల్లి సారయ్య, కొమ్ము శ్రీనివాస్, గోపు పర్వతాలు, గన్నేవరపు నర్సన్న, గట్టు శ్రీనివాస్, జంగపెల్లి శేఖర్, మేరుగు సురేష్, మల్యాల అంజి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మత అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పడుతుంది

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



క్రిస్టియన్ మత అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడుతుందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చర్చిల అభివృద్ధికి అవసరమైన వసతుల ఏర్పాటు కోసం ప్రత్యేకంగా ఎమ్మెల్యే విజయరమణ రావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రేమ, కరుణ, క్షమా గుణాన్ని ఏసు తన జీవిత సందేశంగా మానవాళికి అందించారన్నారు. క్రీస్తు బోధించిన శాంతి, సహనం, ఔదార్యం సర్వదా ఆచరణీయం, ప్రతి మనిషి పరోపకార గుణము అలవర్చుకోవాలని, అది లేనియెడల జీవితానికి అర్థం ఉండదు అన్నారు. ప్రతి ఒక్కరి హృదయాల్లో ఏసు చెప్పినట్లుగా ప్రేమ నుండి ఉండాలన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులు సారయ్య గౌడ్, అరెల్లి రమేష్ తో పాటు పలువురిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత -రమేష్, సునీల్ రావు,క్రిస్టియన్ మత పెద్దలు, ఫాస్టర్స్, క్రైస్తవ సోదర సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల టెండర్‌లలో కట్ చేసిన 15 శాతం వెంటనే చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో 01.06.2023 నుంచి 31.03.2024 వరకు కన్వేయన్స్ వాహనాల బిల్లులో సిఎంపిఎఫ్ పేరు తో కట్ చేసిన 15 శాతం డబ్బులను కాంట్రాక్టు కార్మికుల సిఎంపిఎఫ్ అకౌంట్‌లో లేదా డ్రైవర్ అకౌంట్ లో జమ చేయాలనీ కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(ఎస్.సి.కె.ఎస్) నాయకులు ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు కి వినతిపత్రం అందజేశారు. కన్వేయన్స్ డ్రైవర్లు అందరికి సీఎంపిఎఫ్ అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా యాజమాన్యాన్ని కోరామని, 01.04.2023 నుంచి అమలు చేయాలని ఆదేశాలను ఇచ్చిందన్నారు. సింగరేణి యాజమాన్యం ఆదేశాలపై కన్వేయన్స్ వాహనాల ఓనర్లు హైకోర్టుకు వెళ్లారని, ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం సిఎంపిఎఫ్ ను అమలు చేయకుండా సి.ఎం.పి.ఎఫ్ నిమిత్తం 1-6-2023 నుంచి కన్వేయన్స్ వాహనాల బిల్లులలో 15 శాతం అమౌంట్ ని కట్ చేసుకుని బిల్లులను చెల్లించిందని, హైకోర్టులో కార్మికుల అనుకూలంగా సిఎంపిఎఫ్ అమలు చేయాలని తీర్పు వచ్చిందని అన్నారు. కావున సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని కన్వేయన్స్ డ్రైవర్లకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.వేణుగోపాల్, ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై డి రమేష్

**సూర్య ఓదెల**



రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోలీస్ ఎస్ఐ ల సాధారణ బదిలీల్లో భాగంగా పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డిని రామగుండంకు బదిలీ చేయగా, అదిలాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఎ ఎస్‌కు చెందిన ఎస్ఐ డి రమేష్ పోత్కపల్లికి బదిలీ కాగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ పి ఎస్ పరిధిలోని గ్రామాల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, పైరవీకారులను ఆశ్రయించవద్దని ఆయన అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా నేరాలకు పాల్పడిన చట్ట పకారం చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ గృహ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**- డిపిఓ వీర బుచ్చయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ సర్వేను అధికారులు పగడ్బబందీగా చేపట్టాలని డిపిఓ వీర బుచ్చయ్య అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట్, గంగారం, శ్రీరాంపూర్ గ్రామా ల్లో గత ఐదు రోజులు గా చేపట్టిన ఇందిరమ్మ సర్వే వివరాలను తెలుసుకొని పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన సమాచారం మేరకు సర్వే చేపట్టాలని, అర్హులైన అబ్దిదారులకు నష్టం జరగవద్దని అధికారులకు సూచించారు. ఒక్కటికి రెండు సార్లు ఇంటి యజమానులతో పూర్తి వివరాలు సేకరించా లన్నారు. ఇల్లు లేని నిరుపేదలు తమ బయోడేటా ను సర్వే అధికారులకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ పొందాలంటారు. ఆయన వెంట ఎంపీ ఓ కిరణ్, కార్యదర్శులు ఉన్నారు.

## నేత్రదానం...మహా పుణ్యకార్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**



నేత్రదానం మహా పుణ్యకార్యమని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి రాజమ్మ (చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగపల్లి సతీష్ )అమ్మమ్మ ఇటీవల మృతి చెందగా, సదాశయ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించారు. ఈ సందర్భాన్ని వారి స్వగృహంలో సంస్మరణ సభను నిర్వహించారు. నేత్ర, అవయవ, శరీర దానం పై లింగమూర్తి అవగాహన కల్పించారు. నేత్ర దాత కూతురు జంగంపల్లి లక్ష్మి, మనవడు సతీష్, లావణ్య, రజిత, బుచ్చిబాబు, అనూష, సతీష్ లను అభినందించి, అభినందన పత్రాన్ని అందజేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ సభ్యులు మచ్చగిరి రాము, చత్రపతి శివాజీ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగపల్లి శ్రీనివాస్ మరియు గ్రామస్తులు కుల బంధువులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ కోశాధికారి డాక్టర్ విజయ్ కుమార్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, గౌరవ సలహాదారు నూక రమేష్ తదితరులు అభినందించారు.

## ప్రపంచానికి భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహానుభావుడు అటల్ బిహారీ వాజ్ పేయి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రపంచానికి భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహానుభావుడు మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయి అని రామగిరి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. సెంటినరీ కాలనీలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి 100వ జయంతిని సెంటినరీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్, గుజ్జుల రవీందర్ రెడ్డి, ముత్యాల రాకేష్ పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకకు హాజరైన ప్రణవ్

**సూర్య, ఇల్లందుకుంట**



ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లిలో బుధవారం జరిగిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు కుమారుడి జన్మదిన వేడుకలకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హాజరై బాబు చేత కేక్ కట్ చేయించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట ఇల్లందకుంట మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటల్‌జీ సేవలు చిరస్మరణీయం

## - విలువలతో కూడిన రాజకీయాలకు అటల్జీ ఆదర్శం
## - బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**



అటల్ బిహార్ వాజ్ పాయ్ సేవలు చిరస్మరణీయమని ఇల్లందకుంట మండల బిజెపి అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. అటల్ బిహార్ వాజ్పేయి 100వ జయంతి పురస్కరించుకొని బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని గరుడ చౌరస్తాలో అటల్ బిహారీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ మొట్టమొదటి అధ్యక్షుడిగా వాజ్ పాయ్ ఎన్నుకోబడి బిజెపి పార్టీని దేశ నలుమూలల విస్తరింప చేయడానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఉన్నత విలువలు వున్న రాజకీయ నాయకుడు ఆటల్ జీ అని, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో అతనికి ఉత్తమ పార్లమెంట్ అవార్డు రావడం అతని విలువలతో కూడిన రాజకీయాలకు నిదర్శనం అని కొనియాడారు. అటల్ బీహార్ వాజ్ పాయ్ ప్రధానిగా ఉన్న సమయంలో భారతదేశ అనుబాంబును తయారు చేసి ప్రపంచ దేశాలకు భారత దేశం యొక్క సత్తా ఏంటో చూపించిందన్నారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా పెద్ద ఎత్తున రోడ్లను వేసారని అన్నారు. బిజెపి కార్యకర్తలు నరేంద్ర మోడీ ఆశయాల సాధనకై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి, తడిగుప్పుల రమేష్, జంగం సమ్మయ్య, సుధాకర్ రెడ్డి, ఉప్పు దుర్గయ్య, కనుమలు రాయమలు, మురారి శంకర్, జోడు సంపత్, కొక్కుల దేవేందర్, ఉప్పుల శ్రీనివాసరెడ్డి, న్యాల లింగయ్య, గురుకుంట్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాలలో పోలీస్ మీకోసం

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- యువత గంజాయి కి బానిస కావొద్దు
- చందుర్తి సీఐ జి. వెంకటేశ్వర్లు

**సూర్య, కోనరావుపేట**



సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సిఐ జి. వెంకటేశ్వర్లు అన్నారు. కోనరావుపేట మండలం సుద్దాలలో బుధవారం పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...డయల్ 100 పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అపరిచితుల నుంచి వచ్చే ఎస్ఎం ఎస్, ఈమెయిల్స్, వాట్సాప్ ల లో వచ్చే బ్లూ కలర్ లింకులను క్లిక్ చేస్తే మీ మొబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతులోకి పోతుందని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల విని యోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధ నలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పంబా అరట్టు ఉత్సవం

**సూర్య, జమ్మికుంట**



అపర శబరిమలైగా పేరుపొందిన జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవాలను పురస్కరించుకొని గురువారం పంబాఅరట్టు ఉత్సవం వైభవంగా కనుల పండుగగా జరిగింది అయ్యప్ప ఆలయం నుండి ఉదయం ఆలయ అర్చకుల పూజల అనంతరం ప్రధాన రహదారి వెంబడి శోభయాత్ర నిర్వహించారు వేలాదిమంది అయ్యప్ప స్వాములు తో పాటు పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు కేరళ నుండి వచ్చిన నృత్య కళాకారులు డోలు వాయిద్య కారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు దారి పొడుగునా పట్టణ ప్రజలు అయ్యప్ప స్వామికి మంగళహారతులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు మేలతాళాలనడుమ జరిగిన ఊరేగింపులో అయ్యప్ప స్వాములు భక్తులు అయ్యప్ప గీతాలకు భజనలకు నృత్యాలతో భక్తిప్రపత్తులతో చిందులు వేశారు అయ్యప్పస్వామి పంబఅరట్టుతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది మహిళలు కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నారు జమ్మికుంట పోలీసులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురు కాకుండా నియంత్రించారు. ఆలయ కమిటీ సభ్యులు సిరిమల్లె జయేందర్, మామిడాల మనోహార్, రాజేంద్రప్రసాద్, రాజేందర్, వీర్రాజు ప్రతాపరెడ్డి, వెంకట్ రెడ్డి, జగదీశ్వర్, దామోదర్, శ్రీధర్, మురళి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జైలు శిక్ష ఆందోళన భయంతో వ్యక్తి ఆత్మహత్య

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య, ఎండపల్లి**



మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన గన్నెరువరం చంద్రయ్యఅనే వ్యక్తి జైలు శిక్ష భయంతో ఈ నెల 19న ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం,రాజారాంపల్లి గ్రామానికి చెందిన గన్నేరువరం చంద్రయ్య (35) తండ్రి రామయ్య, అను అతనిపై 2015 సంవత్సరంలో సిరిమల్ల లీలావతి కేసు పెట్టగా ఈ కేసు ఇప్పుడు ట్రయల్ నడుస్తున్నది ఈ కేసులో మృతునికి శిక్ష పడుతుందని భయపడుతూ,అలాగే తన హార్వెస్టర్ సరిగా నడవకపోవడంతో రెండు లక్షల రూపాయలు నష్టం వచ్చిందని,అలాగే మూడు లక్షల రూపాయలు బయట అప్పులు చేసినాడని, అప్పులు తీర్చడం కష్టంగా మారి, తనకు శిక్ష పడుతుందని భయపడి ఈ నెల 19,గురువారం రోజున గడ్డి మందు త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేసినాడని,బుధవారం ఉదయం ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినాడని మృతుని భార్య గన్నేరువరం లత దరఖాస్తు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## జర్నలిస్ట్ కుమారుడిని పరామర్శించిన విప్

**సూర్య, ధర్మారం**



ధర్మారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దేవి రాజమల్లయ్య చిన్న కుమారుడు దేవి సిద్ధార్థను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. హైదరాబాద్‌లో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న సిద్ధార్థ కళాశాలకు సెలవులు ఇవ్వడంతో ఈనెల 21న ఇంటికి వచ్చే సమయంలో బస్టాండ్ కు బైక్ పై వెళుతున్న సమయంలో అక్కడ రోడ్డు ప్రమాదానికి గురై మోకాలికి తీవ్ర గాయం అయింది. అదే రోజు రాత్రి కరీంనగర్ లోని కేపిఆర్ దవాఖానలో శస్త్ర చికిత్స కోసం సిద్ధార్థ చేరాడు. సమాచారం తెలుసుకున్న విప్ లక్ష్మణ్ కుమార్ బుధవారం కేటీఆర్ దవాఖానకు వచ్చి సిద్ధార్థ అను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని లక్ష్మణ్ కుమార్ జర్నలిస్టు రాజ మల్లయ్యకు భరోసా ఇచ్చారు. తర్వాత లక్ష్మణ్ కుమార్ దవాఖాన డాక్టర్ వంశీధర్ రెడ్డితో మాట్లాడి సిద్ధార్థ కు మోకాలు చేస్తా చికిత్స విజయవంతం చేయాలని సూచించారు. హైదరాబాద్ యశోద దవాఖాన నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి శాస్త్ర చేస్తారని అన్ని విధాలుగా సిద్ధార్థ కు వైద్యం చేస్తామని డాక్టర్ వంశీధర్ రెడ్డి విప్ లక్ష్మణ్ కుమార్‌కి వివరించారు. దవాఖానకు వచ్చి అమ్మ కుమారుడు సిద్ధార్థను పరామర్శించడంతోపాటు డాక్టర్‌తో మాట్లాడి భరోసా కల్పించిన లక్ష్మణ్ కుమార్ కి సిద్ధార్థ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**సూర్య, జగిత్యాల**




జగిత్యాల పట్టణంలోని మిషన్ కంపౌండ్ దరూర్ క్యాంప్ లో గోవిండ్ పల్లె చింతకుంట చర్చ్ లలో క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బుధవారం పాల్గొని పిల్లలతో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితర హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని రాంపల్లి గ్రామ తాజ మాజీ సర్పంచ్ పరుశురాం అన్న కుమార్తె వివాహ వేడుకల్లో బుధవారం లింగంపేట్ మాజీ జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకల్లో టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్,లింగంపేట్ మాజీ ఎంపీటీసీ ఏదుల్,కాంగ్రెస్ నాయకులు హరిచంద్ర, మధుసూదన్ రెడ్డి,వీర్ సింగ్ పాల్గొన్నారు.

## తేజస్ డిఫెన్స్ అకాడమీ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య-నవిపేట్**



మండలం నందిగాం గ్రామంలో గజ్వేల్ సి.ఐ.ముత్యంరాజు తేజస్ డిఫెన్స్ అకాడమీ అండ్ జూనియర్ కాలేజీకి సంబంధించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేజస్ అకాడమీ కరీంనగర్‌లో స్థాపించిన అనతికాలంలోనే సుమారు రెండువేలమంది విద్యార్థులను డిఫెన్స్ రంగంలో ఉన్నత స్థాయిలో చేర్చారన్నారు. సేవా దృక్పథంతో అంకితభావంతో పనిచేస్తున్న సంస్థ అని కొనియాడారు. నిరుపేద విద్యార్థులకు ఆర్మీ క్యాంపుల సందర్భంగా ఉచితశిక్షణ మరియు వసతి అందించడం గొప్పవిషయమని నిరుపేద విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కమలాకర్ రావు, సి ఐ ఎస్ ఎఫ్ రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్‌లు నాగారం,జీవన్ రావు, జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంజీవ్, హనుమంతరావు, ప్రభాకర్ రావు, నాగరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శౌచాలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, కమ్మర్పల్లి**



కమ్మర్పల్లి మండలం హాసాకొత్తూర్ గ్రామంలోని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని శివాలయ దేవాలయంలో ఖాళీ స్థలంలో గల శౌచాలయ నిర్మాణానికి బుధవారం రోజున కమిటీ వాళ్ళు అందరు కలిసి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.దేవాలయం శౌచాలయం వసతి ఉంటే బాగుంటుంది,అని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాలువకూడదు అని కమిటీ ఆలోచన నిర్ణయం చేసి నిర్మాణం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొమ్ముల రజనీకాంత్, సెక్రటరీకుందారం శ్రావణ్, ఉపాధ్యక్షుడు రాజుల చిన్న బాబయ్య, రాధారావు నరసయ్య, పెద్ద ధనరాజ్, కొమ్మే ఆంజనేయులు కమిటీ వాళ్ళు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మాజీ ప్రధాని శత జయంతి వేడుకలు

**సూర్య, కోనరావుపేట**



మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పేయి శత జయంతి వేడుకలను కోనరావుపేట మండలం నాగారంలో బుధవారం బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి, అనంతరం కేక్ కట్ చేసి వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిన్న అనిల్,నాయకులు ఆకుల నాగరాజు, మ్యాకల ప్రదీప్,గంగాధర్,పవన్,స్థానిక బీజేపీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుల సహాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గురుకుంట్ల రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా తన పూర్వ విద్యార్థులు, తోటి మిత్రులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అతని కుటుంబానికి రూ.28 వేలు ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# భారత జాతి గర్వించదగిన నేత అటల్ బిహారీ వాజ్ పాయి

## - బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత జాతి గర్వించదగిన నేత అటల్ బిహారీ వాజ్ పాయ్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. మాజీ ప్రధాని, భారతరత్న వాజ్ పాయ్ శతజయంతి, సుపరి పాలన దినోత్సవ వేడుకలను బుధవారం రోజున బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయం లో వాజ్ పాయ్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ దేశ చరిత్రలో నిలిచిపోయిన గొప్ప మహనీయుడన్నారు. దేశ ప్రధానిగా వాజ్ పాయ్ దూర దృష్టి వల్లే నేడు దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు. ముఖ్యంగా భారత జాతికి శాంతిమంత్రం జపించడమే కాదు, యుద్ధతంత్రం తెలుసునని నిరూపించిన నాయకుడన్నారు. దేశానికి సుపరిపాలనను పరిచయం చేసిన పరిపాల నాదక్షుడు వాజ్ పాయ్ అని, తన జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన గొప్ప



దేశభక్తుడన్నారు. శత్రువుల చేత కూడా శభాష్ అనిపించుకొని, తన కవిత్వంతో జాతి ఊపిరిలో నిత్యం నిలిచిన అమరుడు, మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ అని, ఆయన నేర్పిన భావజాలం, దేశం పట్ల, రాజ్యాంగ వ్యవస్థల పట్ల చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికి మార్గదర్శనంగా నిలుస్తాయన్నారు. ప్రధానంగా అధికారం పై మాకు ఎప్పటికి మమకారం లేదు ఉంటే ఉంటాం పోతేపోతాం పోయేముందు దేశానికి ఇంత మంచే చేసి పోతాం అంటు పార్టీ శ్రేణులకు స్ఫూర్తి నింపిన భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి సంధర్భంగా బిజెపి జిల్లా శాఖ పక్షాన ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలందరికీ సుపరిపాలన దినోత్సవ శుభాకాం క్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. వాజ్ పాయ్ శతజయంతి, సుపరి పాలన దినోత్సవ సందర్భం గా జిల్లా కార్యాలయంలో ఫోటో ప్రదర్శన ఏర్పా టు చేశారు. అనంతరం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రే రెడ్డి బాలు ఆధ్వర్యంలో వాజ్ పాయ్ జయంతి సందర్భంగా సుప్మరాజ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమ ంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొ న్నారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, జిల్లా ఉపాధ్య క్షులు ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాయిని మల్లేశం, ఎర్రబెల్లి సంపత్ రావు, కార్పొరేటర్ బండ సుమ రమణారెడ్డి, కొలగని శ్రీనివాస్, వైద్య రామాను జం, జాన పట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, శ్రవణ్, రాగి సత్యనారాయణ, సోమిడి వేణు, శివ, శ్రీనివాస్, తణుకు సాయి, నవీన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలను కరీంనగర్‌లోని ఇందిరా చౌక్‌లో వెలిచాల రాజేందర్ రావు అభిమాని గండి రాజేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు ఆకుల ప్రకాష్, ఆర్ష కిరణ్మయి మల్లేశం, కాసెట్టి శ్రీనివాస్ లావణ్య, మెండి చంద్రశేఖర్ శ్రీలత, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున రాజేందర్, అర్బన్ బ్యాంక్ అసోసి యేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మాజీ కార్పొరేటర్ కోడూరు రవీందర్ గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వజీర్ అహ్మద్, ఎండీ లాయిఖ్, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అదేవిధంగా జగపతి రావు, రాజేందర్ రావు



అభిమానులు, సన్నిహితులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమాను లతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ వెలిచాల రాజేందర్ రావు నిత్యం పేదల సంక్షేమానికి పాటుపడుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ప్రత్యేక కృషి చేస్తున్నారని చెప్పారు. జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మార్క్ఫెడ్ చైర్మన్గా కరీంనగర్ అభివృద్ధికి ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత జగపతిరావుదని పేర్కొన్నారు. వెలిచాల కుటుం బం నిరంతరం పేదల కోసం పాటుపడుతుం దని, వారి సమస్యలను వారి ఇంటి సమస్యలుగా భావించి పరిష్కరిస్తుంటారని పేర్కొన్నారు. రాజేం దర్ రావు కుటుంబం ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు విస్తృతంగా సేవలందించాలని తెలిపారు. ఆపదలో ఎవరున్నా ఆదుకునే మనస్తత్వం రాజేందర్ రావుది అని చెప్పారు. రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీలో మున్ముందు అత్యుత్తమైన పదవులు అధిరోహించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు గండి శ్యామ్, చిందం శ్రీనివాస్, ధన్ సింగ్, గండి గణేష్, కాసారపు కిరణ్, లింగంపల్లి శేఖర్, కాసాను సంతోష్, దండు మధు, కుంభాల రాజ్ కుమార్, నిహాల్ అహ్మద్, దండు ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ మేయర్ దంపతుల పుట్టిన రోజు వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



29వ డివిజన్‌లో పాత బజార్ శివాలయంలో నగర టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్, నగర పలక సంస్థ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణి హరిశంకర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట శివాల యంలో దంపతులు ఇద్దరు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదపండితులు వారికి ఆశీర్వచనం చేసి వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తర్వాత డివిజన్ ప్రెసిడెంట్ జెల్లోజి శ్రీనివాస్ పటేల్, మేచినేని పవన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 55కిలోల కేకును చల్ల స్వరూపా రాణి హరి శంకర్ కేకు కట్ చేసి అందరికీ సీట్స్ మరియు కేక్ పంపిణీ చేశారు. భారీగా హాజరు అయినా బిఆరస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 29డివిజన్ ప్రెసిడెంట్ జైల్లోజి శ్రీనివాస్ కర్ర సూర్య శేఖర్, బిఆరస్ పార్టీ యువ నాయకుడు మేచినేని పవన్ రావు, జావేద్, సందీప్, ముక్క శశిధర్, సాయికిరణ్ ఠాకూర్, పొన్నాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని సిఎస్ఐ వెస్లీ కేథడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్య క్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చిన్నా రులతో, పాస్ట్రేట్ కమిటీ మెంబెర్స్ తో కలిసి కేక్ కట్ చేసారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకా ంక్షలు తెలిపారు. సిఎస్ఐ చర్చి పాస్ట్రేట్ చైర్మన్ రెవ. ఆర్ పాల్ కొమ్మాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ దేవదాస్, కోశాధికారి నెల్సన్, కమిటీ సభ్యులు కాల్వ వినయ్ కుమార్, రేఖా ఫ్రాన్సిస్, సాగర్, ప్రదీప్ కుమార్, బొబ్బిలి విక్టర్, కొరివి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఫంక్షన్ హాల్ నిర్మాణం అభినందనీయం

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి శ్రీమహాలక్ష్మి ఫంక్షన్ హల్ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్. చిగురుమామిడి మండల కేం ద్రంలో శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ దాదాపు రెండు ఎకరాల విశాలమైన స్థలంలో రెండు కోట్ల రూపాయలతో అన్ని హంగులతో సామా న్యుడికి సైతం అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రానికి చెందిన మాజీ కార్పొరేటర్ గుర్రం మురళ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటీ మేయర్ దంపతుల పుట్టిన రోజు వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి– హరిశంకర్ దంపతుల పుట్టిన రోజు సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ లొని వీరబ్రహ్మేంద్ర అనాధ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్న దానం నిర్వహించినారు. జన్మదిన వేడుకలను అనాధ వృద్ధులతో కలిసి నిర్వహించుకోవడం జరిగింది.



## బాధ్యతలు స్వీకరించిన సిఐకి టీఎన్జీవో సంఘం సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సృజన్ రెడ్డిని టీఎన్జీ వోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సుజన్ రెడ్డిని శాలువ, పుష్పగుచ్చనిచ్చి హ్రదయపుర్వకంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, రాజేశ్వరరావు, పట్టణ సంఘం నాయకులు రాజేష్, భరద్వాజ్, సల్వాజి, తిరుమల్, పత్తెం శ్రీనివాస్, అంబరీష్, వంశీ, అజయ్ కుమార్, సుమంత్రావు నారాయణ, వసంత, కరుణాకర్, రాజు, శైలజ, రాధిక, సుమలత, లత, రేవంత్, అనిల్ కుమార్, భూమయ్య, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కూలీలకు 12000 భరోసాపై నిబంధనలు ఆలోచన విరమించుకోవాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



100 వందరోజుల ఉపాధి పని చేసిన జాబ్ కార్డు దారు లను మాత్రమే ప్రభుత్వం కల్పించే వ్యవసాయ కూలీల భరోసా కు ఎంపిక చేయబోతున్నట్లు వస్తున్నా వార్తలు పై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని, లబ్ధిదారులను కుదించే ఈ చర్యలకు స్వస్తి చెప్పి గ్రామసభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలి తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులతో అఖిలపక్షం నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే ఎలాంటి ఆలోచనకు స్వస్తి చెప్పి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరితోనో పాటు కూలి పని చేసుకుని బతికే పేదలందరికీ అర్హులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే గ్రామీణ ఉపాధి హామీ పథకం మీద పనిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘాలు ఎన్జీవోలు వంటి సంఘాలతో ఉమ్మడి సమావేశాలు ప్రభుత్వం నిర్వహించి అభిప్రాయాలను తీసుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు అందుకున్న వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు తన జన్మదినం సందర్భంగా బుధవారం ఉదయం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేందర్ రావుకు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి పూల కుండిని అందజేశారు. రాజేందర్ రావు నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ కరీంనగర్ అభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాజేందర్ రావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, ప్రజలకు మరింత అత్యుత్తమైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి రాజేందర్ రావు ముఖ్యమంత్రితో మాట్లాడారు. కరీంనగర్ పర్యటనకు రావాలని మరోసారి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో కరీంనగర్ కు వస్తానని పేర్కొన్నారని రాజేందర్ రావు తెలిపారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు.

# "వంటావార్పు"తోఎస్ఎస్ఏ ఉద్యోగుల వినూత్న నిరసన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వంటావార్పు తో ఎస్ఎస్ఏ ఉద్యోగులు బుధవారం వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ దీక్ష శిబిరంలోనే వంట చేసి, సహపంక్తి భోజనం చేస్తూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన



రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి కనీస వేతనాలు ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి మహేశ్,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్,రవిచంద్ర, కేజీబీవీ ప్రత్యేక అధికారులు బి రమాదేవి,ఎన్.పూర్ణిమ గౌతమి, వి.మాధవి,పి కిరణ్ జ్యోతి, ఏ సునీత,పి కవిత, వై.భార్గవి,ఇ.లావణ్య,కే. సుప్రియ,కే.రజిత, దీప్తి, చంద్రకళ, రజని, నిర్మల దేవి, అర్చన భారతి, శ్వేత,కె. మధులత, హరిప్రసాద్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, ప్రభాకర్, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# అజాతశత్రువు అటల్ బిహారీ వాజ్ పాయ్

## - పి. సుగుణాకర్ రావు, బీజేపీ సీనియర్ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్ద బిజెపి సీనియర్ నాయకులు జే.డి భగవాన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, బిజెపి అగ్రనాయకులు, అజాతశత్రువు, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా పి సుగుణాకర్ రావు మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్పేయి గొప్ప రాజనీతిజ్ఞుడు, అజాతశత్రువు, అందరి ఆదర అభిమానాలు చూరగొన్న మహనీయుడనీ కొనియాడారు. రాజకీయాలలో ఎలా వ్యవహరించాలి, ప్రజా ప్రతినిధిగా ఎలా మాట్లాడాలి, ప్రతిపక్ష నాయకునిగా ఎలా ఉండాలి, ప్రధానమంత్రిగా ఎలా పరిపాలన కొనసాగించాలని అటల్ బిహారి వాజ్పేయిని చూసి మనం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యక్తి కంటే పార్టీ గొప్పది, పార్టీ కంటే దేశం గొప్పది, దేశంలో ప్రజాస్వామిక విలువలను, రాజకీయాలలో నైతిక విలువలను స్థాపించడమే కాకుండా, సామాన్య ప్రజానీకానికి కూడా సామాజిక, ఆర్థిక లాభాలు జరగాలి వారు కూడా అభివృద్ధి చెందాలని, గాంధేయ దృక్పథంతో, గాంధేయ సోషలిజాన్ని ప్రతిపాదించిన మహనీయుడు అటల్ బిహారి వాజ్పేయి అని



అన్నారు. ఈ సందర్భంగా అలాంటి మహనీయుని జన్మదినం జరుపుకోవాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒక్క సీటు తక్కువ పడ్డ ఎలాంటి ఎంపీలను కొనుగోలు చేయకుండా తన ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని అన్నారు. రాజకీయాలు అంటే ఒకరినొకరు దూషించుకోవడం, ఉన్నాయి లేనట్టుగా లేనియి ఉన్నట్టుగా కల్లబొల్లి కబుర్లు చెప్పుకోవడం ప్రస్తుత రాజకీయాలలో చూస్తున్నామని కానీ శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి దేశ హితం కొరకు పాటుపడిన వ్యక్తి అని అన్నారు. ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సమయంలో పాకిస్తాన్ సమస్య విషయంలో దూతగా వెళ్లి ఆ సమస్యను పరిష్కరించిన వ్యక్తి అటల్ బిహారి వాజ్పేయి అని అన్నారు. ఆరోజు ఆయన ప్రతిపక్ష నాయకునిగా ఉంటూ దేశం ముఖ్యం, పార్టీ ముఖ్యం కాదని, అధికార పక్షమైన ప్రతిపక్షమైన అందరం కలిసికట్టుగా దేశ సమస్యలను ఎదుర్కోవాలని, పొరుగు దేశాలతో ఉన్న సమస్యలను అందరూ కలిసికట్టుగా పరిష్కరించుకోవాలని చెప్పిన వారి జీవితం మనకు ఆదర్శనీయం, ఆదరణీయమని, అలాంటి నాయకున్ని ప్రస్తుతం ఉన్న రాజకీయ నాయకులు అనుసరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాళ్లపల్లి హరికుమార్ గౌడ్, గంప జగన్, మిరియాల్కర్ ఆనంద్, బేతి మహేందర్ రెడ్డి, తాడూరి బ్రహ్మం, నగునూరి లక్ష్మణ్, గుడిపాటి జితేందర్ రెడ్డి, కూరగాయల తిరుపతి, కామారపు నరహరి, పబ్బ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

ఏసుక్రీస్తు జననాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే క్రిస్మస్ పండుగ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. హుజురాబాద్ పట్టణంలోని సిఎస్ఐ, బిలీవర్, కల్వరి, అగాపే, పెతకోస్టు, తదితర చర్చిలను, మండలంలోని పలు గ్రామాల్లో చర్చిలను అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం పాస్టర్లు, రెవరెండ్లు నిర్వహించారు. క్రైస్తవ గీతాలను ఆలపించారు. క్రీస్తు జీవితం పై నృత్య రూపకం నిర్వహించారు. ఏసుక్రీస్తు సందేశాలను వివరించి శాంతి మార్గంలో పై నుంచి ప్రభువు ప్రేమానురాగాలను పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ చర్చిల పాస్టర్లు జాన్ బాబు, నవీన్,



నెల్సన్, డేనియల్ డేవిడ్, కుమారస్వామి, రాజ్ కుమార్, ప్రసాద్, జెకరయ్య పాల్గొని చర్చిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో చర్చి సెక్రటరి సొల్లు బాబు, ప్రియాంక శరణ్, వై. పుష్పలత, రవి కుమార్, సొల్లు మహేందర్, రవీందర్, ఏ. జీవన్ కుమార్, ఏ. శ్రీలత, సొల్లు సునీత, విల్సన్, మారేపల్లి సుశీల, సంజీవరావు, మట్టెల సంపత్, దీప తదితరులు పాల్గొన్నారు. బిలీవర్స్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా బొరగాల ప్రవీణ్ దంపతులు, కల్వరి చర్చిలో బండ ప్రసాద్ పలువురు వితంతువులకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు.

### - ప్రత్యేక ప్రార్థనల్లో ప్రణవ్ బాబు, రాధిక

క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పలు చర్చిల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఆగాపే చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కాట్నపెల్లిలో ఇంట్లో చోరి

## - 9.1/2తులాల బంగారం చోరీ

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన గన్ను వెంకటరెడ్డి, గన్ను రాణి దంపతులకు చెందిన 9.1/2 తులాల బంగారు ఆభరణాలు బుధవారం ఇంట్లోనే చోరి కి గురైనట్లు పోలీస్ లు తెలిపారు. ఎస్ ఐ అనూష తెలిపిన వివరాలు ప్రకారం ఈ దంపతులు ఊర్లోనే రైస్ మిల్లు నడుపుకుంటూ జీవిస్తున్నారు. అయితే బుధవారం మంచిర్యాలలో తమ బంధువుల పెళ్లికి వెళ్లడానికని తయారై ఉదయం 7:30 గంటల ప్రాంతంలో గన్ను రాణి బంగారు నగలను బీరువాలనుండి తీసి తన హ్యాండ్ బ్యాగ్ లో పెట్టింది.ముందు రూమ్ లో బల్లపై పెట్టి వాళ్ల రైస్ మిల్లు దగ్గరకి వెళ్లి తన భర్తకు టిఫిన్ ఇచ్చి వచ్చింది.తర్వాత ఎదురింటికి వెళ్లి వచ్చి బల్ల పైన ఉన్న నగలను చూసుకునేసరికి అందులోని నాలుగు బంగారు గాజులు, ఒక చంద్రహారం మొత్తం తొమ్మిదిన్నర తులాలు కనిపించలేదు.వెంటనే చుట్టుపక్కల వెతికినా కూడా దొరకలేదు.అనంతరం చొప్పదండి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డాక్టర్.వి.నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో ఉమ్మడి మెదక్-నిజామాబాద్ - అదిలాబాద్- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపుతూ సమూలమైన మార్పులు తీసుకువస్తున్న రేవంత్ రెడ్డిని అభినందించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ కల్పనకై తమ వంతు సహాయా సహకారాలను అన్ని వేళల్లో అందిస్తామని నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారికి తెలిపారు.

# పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒకరు మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన మండలం లోని అంకం పల్లెలో చోటుచేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం అంకం పల్లె గ్రామానికి చెందిన జిల్లాల ఆగయ్య42 తన కుటుంబం లోని చిన్న కుమారుడు మంచిర్యాలలో సెంట్రింగ్ పనులు చేస్తూ అప్పుల పాలైనాడు. ఆ అప్పులు తీర్చలేక ఆగయ్య ఇంటి బయట మంగళవారం పురుగుల మందు తాగాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# జమ్మికుంటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు పట్టణంలోని సిఎస్ఐ చర్చ్ తోపాటు పలు చర్చిలలో కొత్తపల్లి ధర్మారం చర్చిలలో వేడుకల్లో పాలుపంచుకున్నారు ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు చేసి యేసు నామం కీర్తనలతో భక్తిశ్రద్ధలతో గడిపారు పాస్టర్లు బైబిల్ లోని వచనాలను భక్తులకు వివరించారు క్రిస్మస్ వేడుకల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచమంతా శాంతి సహనాలతో సహజీవనం చేస్తూ ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాస్టర్లు పాల్గొన్నారు.



# అణ్వాస్త్రం ప్రయోగించి భారత్ సత్తా చాటిన ధీశాలి వాజిపాయ్

## -ఆయన ప్రేరణతోనే సాహసోపేతమైన నిర్ణయాలు..-ఘనంగా మాజీ ప్రధాని వాజిపాయ్ జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

75యేళ్ళు ఏక ఛత్రాధిపత్యంగా దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించి తొలి కాంగ్రేసేతర ప్రభుత్వాన్ని నెలకొల్పి అయిదేళ్ళు ప్రధానమంత్రిగా కొనసాగిన వాజిపాయి భారత రాజకీయాలకు కొత్త దిశా నిర్దేశాన్ని చూపించిన దార్శనికుడని భారతీయ జనతా పార్టీ దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, బిజెవైఎం రాష్ట్ర నాయకులు బెజ్జంకి దిలీప్ అన్నారు. బుధవారం భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజిపాయ్ జయంతిని పురస్కరించుకొని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణి చేసిన అనంతరం ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ,



అభివృద్ధికి దూరంగా ఉన్న దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి భారత అబివృద్ది గాడిలోపడేలా చేసిన ఘనత వాజిపాయికే దక్కిందన్నారు. మరోవైపు ప్రోఖ్రాణులో అణుబాంబు ప్రయోగం జరిపి భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటిన ధీశాలిగా అభివర్ణించారు. ఆయన ఇచ్చిన ప్రేరణతో ప్రస్తుతం అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం సైతం అగ్రగామి దేశాలతో పోటీపడి ముందుస్థానంలో నిలిచే స్థాయికి ఎదిగిందన్నారు. దీనిలో భాగంగానే భారత ప్రభ్యం సుపరిపాలన దినోత్సవంగా గుర్తించిందన్నారు. దేశంకోసం చివరి శ్వాసవరకు పరితపించిన వాజిపాయ్ జీవితం ఆదర్శప్రయమ్మన్న వారు వాజిపాయి ఆశయాలను భావితరాలకు అందించేందుకు ప్రతీ కార్యకర్త పాటుపడాలని సదానందం, దిలీప్ ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో నాయకులు శివంగారి సతీష్, శాతరాజు రమేష్, రాజం కొమురయ్య, రేవెల్లి సందీప్, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్, ఎండి ఫహీం, పెండ్యాల కుమార్, శాతరాజు నరేష్, ప్రవీణ్, విజయ్, వడ్కాపురం ఆనంద్, బండ కరుణాకర్, వెంకటేష్, రామస్వామి, వెంకటేష్, అఖిల్, మధు, సత్యనారాయణ రెడ్డి, నిరంజన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## హైమస్ లైట్లను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావ్

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వాటి నుండి నేటి వరకు నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగ్ రావు నియోజకవర్గనికి ఎస్ డీఎన్ఏ, ద్వారా మంజూరైన నిధులతో గ్రామాలలో చీకట్లను తొలగించి వెలుగు కాంతులు విర జిమ్మించాలని నిధులతో నూతనంగా నిర్మించినహైమస్ లైట్లను జువ్వాడి నర్సింగ్ రావు ఈ రోజు కోరుట్ల మండలంలోని తిమ్మాయ్యపల్లి, ధర్మారం, లో కల్లూరు యూసఫ్ నగర్, గ్రామాలలో హైమస్ లైట్లను ప్రారంభించారు నిధులకు విడుదల కృషిచేసిన జువ్వాడ నర్సింగ్ రావు, న ఆ గ్రామంలో ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం నాయకులు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన తుపాకుల స్వామి అనే గీతా కార్మికుడు గత నెల 16న తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలు కాగా ఆయనను బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం నాయకులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసాను ఇచ్చారు ప్రభుత్వం స్వామికి మెరుగైన చికిత్స అందిస్తూ ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామా గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరేళ్ల సుభాష్ గౌడ్, మోహన్ రావు పేట గౌడ సంఘం అధ్యక్షులు గుండవేని రాజ లింగం గౌడ్, నాయకులు కాషా గౌడ్, ప్రకాష్ గౌడ్,రాజ గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ 100వ జయంతి

**సూర్య జగిత్యాల 04**



నవ భారతానికి పునాదులు వేసిన మహెూన్నత శిఖరం జాతీయ రహదారులతో దేశ అనుసంధానికి మార్గం చూపిన మేధావి భారతరత్న పూర్వ భారత ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్,పవన్ సింగ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబరి కళావతి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, రాపర్తి రాజు, కాసెట్టి తిరుపతి, మామిడాల రాజగోపాల్, సింగం పద్మ, పుష్ప రెడ్డి, కవిత, తరాల మహేష్, మరిపెల్లి సాగర్, జ్ఞానేశ్వర్,గాజుల నారాయణ, ఇట్యాల రాము, రంగు శేఖర్ విష్ణు, బైరి రాజేందర్, ప్రసాద్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం వాడ వాడన ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో వెలిచాల రాజేందర్ రావు యువసేన ఆధ్వర్యంలో రాజేందర్ రావు పుట్టినరోజు వేడుకలను రేకుర్తిలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, అర్ష మల్లేశం, వాజిద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం 15వేల విలువైన బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, అర్శ మల్లేశం, వాజిద్ మాట్లాడుతూ వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తున్నారని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. అందరితో కలిసికట్టుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను రాజేందర్ రావు సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు గుర్రం రాజేశ్వర్ రెడ్డి, కొండా పరశురాం, గుమ్మడి రమేష్, తడకపల్లి రవీందర్, గొట్టిముక్కుల బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్టమస్ సంబరాలు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో సి ఎ స్ ఐ చర్చిలో క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు ఏసు నామస్మరణంతో మారుమోగాయి ఈ కార్యక్రమానికి రెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం సి ఎస్ ఐ చర్చికి 50 కుర్చీలు బహుకరించారు.సోదరీ సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ గ్రామంలోని జియోన్ గ్యాస్పల్ చర్చ్ లోని క్రిస్టమస్ వేడుకలకు జీ రెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వారికి ప్రత్యేక క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ సొంత ఖర్చులతో చర్చిలో భోజనాలు ఏర్పాటు చేశారు.

## నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం అటల్ జీ.

### - బీజేపీ నేత బేతి మహేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నైతిక విలువలకు కట్టుబడి దేశ భద్రతను, సంక్షేమాన్ని, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్లడమే కాకుండా స్వపక్షం, విపక్షాలకు ఆదర్శప్రాయుడు మన మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారి వాజపేయిని వారి 100వ జయంతి సంధర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి కొనియాడారు. డిసెంబర్ 25, బుధవారం రోజున వాజపేయి గారి చిత్రపటానికి నివాళులు అర్పించడమే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ 40వ డివిజన్ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి వారికి పాంట్స్, షర్టులతో పాటు మహిళ కార్మికులకు చీరలు పంపిణి చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే వాజపేయి 100వ జయంతి ఉత్సవాలను సంవత్సరం పాటు జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లాలోని వార్డులు, గ్రామాలు, మండలాల పరిధిలో చెడు వ్యర్థాలను, వాసనలను భరిస్తూ తమ ప్రాణాలకు తెగించి పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను స్థానిక బీజేపీ కార్యకర్తలు, నాయకులు అన్ని రకాలుగా ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నేత బేతి మహేందర్ రెడ్డి ఈ సందర్బంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు బేతి సుమలత, కట్ట సాయికృష్ణ, వావిలాల రోహిత్ రెడ్డి, ఉమ్మెంతుల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల రత్నాకర్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల రాజేందర్ రావు జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి వెలిచాల రాజేందర్ రావు జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆకుల ఉదయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని పాతబజార్ లో గల హనుమాన్ దేవాలయం వద్ద అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆకుల ఉదయ్ మాట్లాడుతూ రాజేందర్ రావు నిరంతరం ప్రజల్లో ఉంటూ ఒక పక్క కాంగ్రెస్ పార్టీ యొక్క పథకాలు ప్రజలకు అందేవిధంగా తన వంతు ప్రయత్నం చేస్తూ మరో పక్క కరీంనగర్ జిల్లా లోని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు నిరంతరం అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు అని, వారు భవిష్యత్తులో మంచి అయురారాగ్యాలతో మరిన్ని జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆ అయ్యప్ప స్వామి యొక్క ఆశీర్వాదం వారికి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడు ఉప్పరి విశాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు బట్టు వరప్రసాద్, కొడిముంజ శ్రీనివాస్, సూఫీయన్, సచిన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలకు ఆత్మీయ సత్కారం.

### - రవీంద్ర భారతి లో అంబాల రాజేందర్ ను సత్కరించిన గద్దర్ కూతురు వెన్నెల.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ జానపద కలలో అందించిన విశిష్ట సేవలకు గాను రవీంద్ర భారతి లో అతనికి నగదు పురస్కారం అందించి ఆత్మీయ సన్మానం చేశారు.జానపద కళలో విశిష్ఠ సేవలు చేసినందుకు గాను తెలంగాణ జానపద కళాకారుల సంగం ఆధ్వర్యంలో సారిపల్లి కొండల్ రావు ఫౌండేషన్ తరుపున రిటైర్డ్ %xూూ% మాజీ ప్రభుత్వ తెలంగాణ సాంస్కృతిక సలహాదారు రమణ చారి, నగదు పురస్కార దాత సారిపల్లి కొండల్ రావు, తెలంగాణ సాంస్కృతిక సారథి శాఖ చైర్మన్ శ్రీమతి గద్దర్ వెన్నెలమ్మ, తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ శ్రీమతి అలేఖ్య, తెలంగాణ రాష్ట్ర జానపద సంగం అధ్యక్ష , కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్ , చుంచు లింగన్న ల చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జానపద కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## వకీల్ పల్లి గనికి రోలింగ్ షీల్డ్ బహుమతుల పురస్కారం

### - అభినందించిన ఏరియా జిఎం బండి వెంకటయ్య

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గనికి రెండు విభాగాల్లో రోలింగ్ షీల్డ్ బహుమతులు వచ్చిన సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య గని ఉద్యోగులను అధికారులను అభినందించారు.సింగరేణి వ్యాప్తంగా ఎంపిక చేసిన అత్యుత్తమ క్యాటగిరీలో ఎల్ హెచ్ డి మరియు కంటిన్యూస్ మైనర్ విభాగాలలో బహుమతులు వచ్చాయి. కొత్తగూడెంలో జరిగిన సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ .బలరాం చేతుల మీదుగా గని ఉద్యోగులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, గని ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, గని మేనేజర్ రవి కిరణ్, సర్వే అధికారి అఫ్సర్ పాషా, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

